Series ONS

SET-4

Code No. 7

Roll No. | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **6** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* — *మొత్తం మార్కులు : 100*

*Time allowed : 3 hours* — *Maximum Marks : 100*

## విభాగం – ఎ

1. (అ) ఈ కింది వానిలో ఒక దానికి గణ విభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి. **1x5=5**

   (i) పెంపేదం దమ కిట్టితక్కువలు రూపింపం గ నేలా విచా

   (ii) వారిజాక్షులందు వైవాహికములందు

   ప్రాణ విత్త మాన భంగమందు

   (ఆ) కింది వానిలో రెండింటికి అలంకారం గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **2x5=10**

   (i) ఓ రాజా! నీమాటల్లో అమృతముండగా అమాయకులు చంద్రునిలో వెదుకుచున్నారు.

   (ii) శరాఘాతము చేత నేల కూలిన వరాహము విలయ వేళ ఆకాశమునందు కమ్ముకొనెడి మేఘం వలె సంక్షుభితమగుచున్నది.

   (iii) గాంధీ మహాత్ముని హత్యవల్ల భారత జాతికి కలిగిన దుఃఖాన్ని చూడలేకపోయాడా అన్నట్లుగా సూర్యుడు అస్తమించాడు.

2. ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి. **1x7=7**

We all face problems in our lives. We encounter hurdles that seem to block our progress. We obsess about the hurdles and fail to observe the opportunities that may be opening up in front of us. We focus on the problems rather than on the solutions. And as psychologists have proved, what your mind focuses on tends to grow. Focus on the problem, and it will look bigger and more difficult. Focus on your ability to solve the problem, you will feel more empowered to take on any challenge. If your mind focuses on the fielders, it will seem like they are all over the field. Focus on the gaps-and the fielders suddenly vanish.

## విభాగం – బి

3. కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5x2=10**

గాంధీ మహాత్ముని పిలుపు నందుకొని భారత స్వాతంత్ర్య ఉద్యమంలోకి దూకిన ఆనాటి ఆంధ్ర యువకిశోరాలలో అగ్రగణ్యుడు సాధు సుబ్రహ్మణ్యం. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సువర్ణాక్షరాలతో లిఖింపదగిన దండి సత్యాగ్రహోద్యమంలో పాల్గొనడానికి వీరిని సత్యాగ్రహిగా ఆంధ్ర నుంచి ఎంపిక చేశారు గాంధీజీ. గాంధీజీ దృష్టిని ఆకర్షించాడు అంటే ఆయన ధైర్య సాహసాలు, త్యాగనిరతి ఎటువంటివో అర్థం చేసుకోవచ్చు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, తాత్వికుడు, నిర్మాణ కార్యకర్త అయిన సుబ్రహ్మణ్యం 1899 నవంబరు 15 న గంగయ్య పుల్లమ్మలకు జన్మించారు. వీరి స్వగ్రామం గుడివాడ తాలూకా అంగలూరు.

దండి సత్యాగ్రహంలో పాల్గొన్నందుకుగాను బ్రిటీషు ప్రభుత్వం సుబ్రహ్మణ్యం గారిని అరెస్టు చేసి ఆరు నెలలు జైలు శిక్ష విధించి కన్ననూరు జైలులో నిర్బంధించింది. అక్కడే ఆయన 'అనాసక్తి యోగం' అనే గ్రంథాన్ని తెలుగులోకి అనువదించారు.

1931 అక్టోబరు 2 న సుబ్రహ్మణ్యంగారు ఆంధ్రదేశంలో ఒక గాంధీ ఆశ్రమాన్ని స్థాపించారు. అందులోనే ఒక ప్రకృతి చికిత్సాలయాన్ని కూడా నెలకొల్పారు. 1932 లో ఈ ఆశ్రమ వాసులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆయన భార్య లీలావతి, తదితర కుటుంబ సభ్యుల్ని కూడా అరెస్టు చేసి జైలుకు పంపారు. 1934లో గాంధీజీ చేసిన హరిజన యాత్రలో సుబ్రహ్మణ్యం గారు పాల్గొన్నారు. కృష్ణా జిల్లాలోని దేవాలయాలన్నింటిలోనూ హరిజన ప్రవేశం చేయించారు. 1938 నుంచి పొట్టి శ్రీరాములు గారితో కలిసి ఆంధ్ర దేశంలో గాంధేయ నిర్మాణ కార్యక్రమాల ప్రచారం చేయసాగారు. క్విట్ ఇండియా సందర్భంలో అరెస్టయి బళ్ళారి జైలులో

నిర్బంధింపబడ్డారు. జైలునుంచి విడుదలయిన వెంటనే కస్తూర్బా పేరుతో స్త్రీ శిశు సంక్షేమ సంస్థ నొకదాన్ని స్థాపించి మహిళాభ్యుదయానికి కృషి చేశారు. వినోబా భావే ప్రారంభించిన భూదాన ఉద్యమంలో తన పూర్తి సమయాన్ని వినియోగించి గ్రామాలలో పాదయాత్ర చేశారు. జీవితంలో తుది ఘడియ వరకు గ్రామ స్వరాజ్య ఉద్యమంలో పనిచేస్తూ 1974 సెప్టెంబరు 21 న పరమపదించారు.

**ప్రశ్నలు :**

(i) గాంధీజీ దృష్టిని ఆకర్షించాలంటే ఏ గుణాలు ప్రధానంగా ఉండాలి ?

(ii) హరిజన యాత్ర ద్వారా సుబ్రహ్మణ్యంగారు చేసిన సేవ ఏమిటి ?

(iii) భూదాన ఉద్యమ స్థాపకులు ఎవరు ?

(iv) సుబ్రహ్మణ్యం గారి కుటుంబ సభ్యుల్ని అరెస్టు చేయడానికి కారణమేంటి ?

(v) పరమపదించారు అంటే అర్థం ఏమిటి ?

## విభాగం – సి

**4. ఈ కింది వానిలో ఏదైనా ఒక విషయాన్ని గురించి రెండువందల పదాల్లో వ్యాసం రాయండి.** **1x10=10**

(i) సంపూర్ణ అక్షరాస్యతా సాధనకు మార్గాలు

(ii) మానవ సంబంధాలు

(iii) సమాచార హక్కు చట్టం

## విభాగం – డి

**5. కింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని రాయండి.** **1x4=4**

(i) ఈ బాధ శరీరం ఉన్నంతవరకు ఉంటుంది కాబోలు.

(ii) అది ఒకే సమయంలో నవ్వునూ కన్నీళ్ళనూ తెప్పిస్తుంది.

6. **కింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి.** **2x5=10**

(i) గోలకొండ పట్టణ నిర్మాణం గురించి వివరించండి.

(ii) కవిగా నవలాకారునిగా బాపిరాజు విశిష్టతలను పేర్కొనండి.

(iii) మీ పాఠ్యభాగం ఆధారంగా చార్లీ చాప్లిన్ జీవితాన్ని విశదపరచండి.

7. **కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.** **1x8=8**

(i) 'ఎవరుదొంగ' నాటికలో చిత్రించిన అవినీతి స్వరూపాన్ని విశ్లేషించండి.

(ii) పడిపోతున్న అడ్డుగోడలు నాటికలో 'వర్ణాంతర వివాహాలే వర్ణవ్యవస్థకు పరిష్కారం' అని రచయిత ఎలా నిరూపించాడు ?

8. **కింది వానిలో ఒక పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం రాసి తాత్పర్యాలను పేర్కొనండి.** **1x8=8**

(i) ఏమో నా హృదయంబు నిన్ను గని యిట్లే చాపమందాసమై
భామా సన్నిధి నుబ్బుచున్నయది నీ బాహాప్రతాపంబు ని
స్సీమంబే నొకింతసే పిచట నుజ్జృంభించి రాజేయుమా
నామీద న్నిగుడింపుమా నిశిత నానాక్రూర నారాచముల్

(ii) హరి పెకలించి తెచ్చి విహగాధిపుపై నిడియె న్మదంబునన్
స్మరహరమౌళిచంద్ర సహజాతము బంధురగంధలుబ్ధ ష
ట్చరణ పరీతమున సతత సత్ఫల పోషిత దేవజాతమున్
తరుణ పలాశ పుష్ప సముదాయ సమేతము పారిజాతమున్

9. **కింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని రాయండి.** **1x4=4**

(i) పూలజల్లు పడుతుంది కాని

భోరున వర్షం కురవదు.

(ii) పెందలాడ అమ్మ నీకు

వెట్టలేదా సద్దికూడు

10. **కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.** **1x8=8**

(i) శ్రీకృష్ణుడు అమరావతికి వెళ్ళి అదితికి కుండలాలు సమర్పించడానికి కారణమేమిటో వివరించండి.

(ii) నగరంలో కురిసే వాన ప్రజలను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తుంది ?

11. **కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.** **1x8=8**

(i) శతక లక్షణాల్ని తెల్పి ఏదైనా ఒక భక్తిశతకాన్ని పరిచయం చేయండి.

(ii) నవల స్వరూప స్వభావాల్ని తెల్పి, వికాస దశను విశ్లేషించండి.

12. **కింది వానిలో రెండింటికి జవాబివ్వండి.** **2x4=8**

(i) సాహితీలోకంలో రాయప్రోలు వారి స్థానం వివరించండి.

(ii) చేమకూర వారి రచనా చమత్కృతిని పేర్కొనండి.

(iii) అల్లసాని పెద్దన కవితా వైభవం గురించి తెల్పండి.